



● ఉట్నూర్‌లో ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

ఎరువులను అధిక ధరలకు అమ్మితే చర్యలు

● ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజు మర్మాట్ హెచ్చరిక

ఉట్నూర్, సెప్టెంబర్ 2(ఆంధ్రజ్యోతి): రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజు మర్మాట్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న గాయత్రి ఫర్టిలైజర్ షాప్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకం రిజిస్టర్లు పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ఎరువులు అమ్మాలన్నారు. అదే కాకుండా ఎరువులు కొన్నవారికి అవసరం లేని ఇతర వస్తువులు విక్రయించడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి రమేష్ గిత్తే, తదితరులు ఉన్నారు.

మత్తడిగూడా వద్ద వంతెన నిర్మించాలి : ఆదివాసీలు

ఉట్నూర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని మత్తడిగూడా గ్రామానికి సమీపంలో ఉన్న లోలెవల్ వంతెన వద్ద భారీ వంతెన నిర్మించాలని మత్తడిగూడా గిరిజనులు కలెక్టర్ రాజర్షి షాను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఈ మేరకు భారీ వంతెన మంజూరు చేయాలని రాజ్‌గోండు సేవ సమితి రాష్ట్ర ప్రధాన క్యారదర్శి మంగం విషం రావు తెలిపారు. భారీ వర్షాలు కురిసినప్పుడు మత్తడి వాగులో నీరు ప్రవహిస్తే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వివరించామని తెలిపారు. ఆయన వెంట తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పెందూరు త్రిమూర్తి, గ్రామ పటేల్ ఆత్రం గునవంత్ రావు, కారోబారి మంగం ప్రభాకర్, గ్రామ దేవరి ఆత్రం భీంరావు, కనక గంగు తదితరులున్నారు.

104 ఉద్యోగుల ఆందోళన

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): 104 ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యపూరిత ధోరణిని అవలంబిస్తోందని సీఐటీయూ అనుబంధ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ ఆరోపించారు. 5 నెలల పెండింగ్ వేతనాలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 17 ఏళ్లుగా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలందించిన 104 ఉద్యోగులను మూడేళ్ల క్రితం వాహనాల రద్దు కారణంగా ఇతర సర్వీసుల్లో సర్దుబాటు చేసిందని యూనియన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ అన్నారు. డీఏబీలో పూర్తిస్థాయి ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాల్సి ఉన్నా.. కనీసం నెలనెలా వేతనాలివ్వడంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. ఏజెన్సీలను రద్దు చేసి ట్రెజరీ ద్వారా వేతనాలివ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలను అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో సమ్మెకు వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకన్న, ఉద్యోగులు సురేందర్, నాగనాథ్, సుభాష్, వీర కేశవ్, పద్మ, సధ్య, ఇక్బాల్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

● జిల్లా సరిహద్దుల్లోని బోరజ్ చెక్‌పోస్టు



నో చెక్.. రైట్ రైట్..

అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఎత్తివేసేందుకు రంగం సిద్ధం

"ఆదిలాబాద్ జిల్లా-మహారాష్ట్ర సరిహద్దుల్లోని.. బోరజ్ చెక్‌పోస్టును ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇకపై చెక్‌పోస్టు వద్ద తనిఖీలను నిలిపివేస్తూ అన్ని రకాల వాహనాలకు రైట్.. రైట్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వాహన్' పథకంలో భాగంగా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు గాను విధి విధానాలతో కూడిన జీవో నెం. 58ని గతనెల ఆగస్టు 28న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది."

- త్వరలోనే అందుబాటులోకి రవాణా శాఖ ఆన్‌లైన్ సేవలు
- ఏఎన్‌పీఆర్ విధానంతో వాహనాలపై ప్రత్యేక పర్యవేక్షణ
- ప్రత్యామ్నాయంగా అధికారులకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులు
- జిల్లా సరిహద్దులోని బోరజ్ చెక్‌పోస్టు చరిత్ర ఇక పరిసమాప్తం

ఆదిలాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా-మహారాష్ట్ర సరిహద్దుల్లోని బోరజ్ చెక్‌పోస్టును ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ఇకపై చెక్‌పోస్టు వద్ద తనిఖీలను నిలిపివేస్తూ అన్ని రకాల వాహనాలకు రైట్.. రైట్ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వాహన్' పథకంలో భాగంగా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఎత్తివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు గాను విధి విధానాలతో కూడిన జీవో నెం.58ని గతనెల ఆగస్టు 28న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇప్పటికే వన్ నేషన్ - వన్‌ట్యాక్స్‌తో బస్సు సర్వీసులకు దేశవ్యాప్తంగా పర్మిట్ విధానాన్ని అమలు చేస్తున్నారు. అలాగే జీఎస్టీ విధానం అమల్లోకి రావడంతో రాష్ట్ర సరిహద్దుల వద్ద వాణిజ్య తనిఖీ కేంద్రాలను ఎత్తివేయాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఎత్తివేశారు. త్వరలోనే జిల్లాలోని అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టును ఎత్తి వేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నారు. అయితే బోరజ్ చెక్‌పోస్టు అధికారుల పనితీరుపై గతంలో చాలారకాల ఫిర్యాదులు వచ్చాయి. కొంత మంది అధికారులు రాష్ట్రస్థాయిలో పైరవీలు చేసి మరి ఇక్కడ పోస్టింగ్ దక్కించుకునే వారన్న వాదనలు ఉన్నాయి. చెక్‌పోస్టును ఎత్తివేయడం ఖాయమని తేలడంతో రవాణా శాఖలో కొంతమంది అధికారులు తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తుంది. మొత్తానికి 44వ జాతీయ రహదారిపై ఉన్న బోరజ్ చెక్‌పోస్టు చరిత్ర ఇక పరిసమాప్తం కానుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



వాహనదారులకు ఆన్‌లైన్ సేవల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన బ్యానర్

అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే..

సరిహద్దులోని వాణిజ్య చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో ఇకపై అనుమతులన్నీ ఆన్‌లైన్‌లోనే తీసుకోవాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే వాహనదారులు అనుమతుల కోసం ఆన్‌లైన్ ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. ముఖ్యంగా టెంపరరీ పర్మిట్, వాలంటరీ ట్యాక్స్, స్పెషల్ పర్మిట్‌ను రవాణా శాఖ అధికారులు జారీచేస్తారు. ఇన్నాళ్లు అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల్లో అధికారులు ఈ సేవలను అందించారు. ఇకపై వాహనదారులు ఆన్‌లైన్‌లో పర్మిట్ అనుమతులు పొందాల్సి ఉంటుంది. దీని కోసం గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. " 'డబ్ల్యూడబ్ల్యూడాట్‌ట్రాన్స్‌పోర్టుడాట్‌తెలంగాణడాట్‌గౌట్‌డాట్‌ఇన్' ద్వారా రవాణా శాఖ అందించే సేవలన్నింటినీ పొందవచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఆన్‌లైన్ సేవలపై వాహనదారులకు రవాణా శాఖ

(తరువాయి 6వ పేజీలో....)



రూట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

గణేష్ నిమజ్జనోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

● ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవలన్న జిల్లా ఉన్నతాధికారులు

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా తమ వంతుగా పూర్తి ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం పట్టణంలోని శోభాయాత్ర జరిగే రూట్‌తో పాటు సమస్యాత్మక ప్రాంతాలను ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించారు. ముందుగా ఖానాపూర్‌లో పర్యటించి అక్కడ వైర్లు కిందకు ఉండడంతో వాటిని పైకి ఎత్తాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అక్కడి నుంచి బొక్కలగూడలో ఏర్పాటు చేస్తున్న సీసీ కెమెరాలు, లైట్ల ఏర్పాటను పరిశీలించి సూచనలు చేశారు. వినాయక్ చౌక్, పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్ మీదుగా చాందా(టి) వరకు ఉన్న రూట్ పరిశీలించి బందోబస్తుతో పాటు ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. నిమజ్జనానికి సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. శోభాయాత్ర జరిగే రూట్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు.

● ఆదిలాబాద్‌లోనూ పెద్దఎత్తున వేడుకలు : ఎస్పీ

ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. 7వ రోజు తర్వాత గణేష్ నిమజ్జనోత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతాయన్నారు. హైదరాబాద్ తర్వాత ఆదిలాబాద్‌లోనే వేడుకలు పెద్దఎత్తున కొనసాగుతాయని, దానికి అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెటింగ్ ఏర్పాటు చేశామని, నిమజ్జన ప్రాంతంలో ఈతగాళ్లతో పాటు ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. కరెంట్ వైర్లు తగలకుండా నిమజ్జన శోభాయాత్ర సమయంలో అందరిని అందుబాటులో ఉంచుతామన్నారు. శోభాయాత్రకు వెయ్యి మంది బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం డీజేలు, లెజర్ లైట్లకు అనుమతి లేదని నిబంధనలు పాటించాలని కోరారు. ఆర్డీఓ స్రవంతి, చీఫ్ ఇంజనీర్, విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహన్, డీఎంహెచ్ నరేందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సివిఎన్ రాజు, హిందూ సమాజ్ సమితి అధ్యక్షులు హన్మండ్లు, రాళ్లబండి మహేందర్ పాల్గొన్నారు.

లక్ష్యాన్ని సాధించే దిశగా నిరంతరం సాధన చేయాలి : కలెక్టర్

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): లక్ష్యం నిర్దేశించుకున్నంత మాత్రన సరిపోదని, అందుకవసరమైన సన్నద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని కలెక్టర్ రాజర్షి షా ఉద్యోగులకు సూచించారు. బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్ పరీక్షలతో పాటు ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ పోటీ పరీక్షల కోసం ఎంపికైన వంద మంది విద్యార్థులకు 5 నెలల పాటు ఉచిత కోచింగ్ను ఇవ్వనున్నారు. కాగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణను ప్రారంభించారు. అంతకుముందు అధికారులకు అయనకు స్వాగతం పలకగా.. సరస్వతీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఇది వరకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 178 మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా.. వారిలో ముగ్గురిని సత్కరించి అభినందించారు. కోచింగ్ ఎంపిక కావడం అభ్యర్థుల్లోని సంసిద్ధతను తెలియజేస్తోందని, అయితే ఐదు నెలల పాటు సాగే సన్నద్ధత ఎలాగుండాలనే అంశంపై ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అభ్యర్థులకు కలెక్టర్ సూచించారు. సిలబస్, కంటెంట్, ప్రిపరేషన్ స్ట్రాటజీ, టైమ్ టేబుల్ ఇవన్నీ కీలకమైన అంశాలేనన్నారు. చదివిన అంశాలను రివిజన్ చేయడం ఎంతో ముఖ్యమని, సందేహాలను స్నేహితులతో గ్రూప్ డిస్కషన్ ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. గతంలో జరిగిన పరీక్షల ప్రశ్న పత్రాలను చూసుకోవాలని, ఒత్తిడిని దరిచేరనీయకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంతో పాటు దాన్ని చేరుకునేందుకు ఏస్థాయి సన్నద్ధత అవసరమనే దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి రాజలింగు, స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్, మోటివేషనల్ స్పీకర్ విజయ్ బాబు, అధ్యాపకులు నాగరాజు, శైలేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ కమిటీకి ఎస్పీ పలు సూచనలు

గుడిహత్నూర్ రూరల్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ హనుమాన్ నగర్‌లోని సార్వజనిక్ గణేష్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి గణేష్ ఉత్సవ కమిటీకి పలు సూచనలు చేశారు. అనంతరం మండపం వద్ద చిన్నారులతో సరదాగా కాసేపు ముచ్చటించారు. ఆయన వెంట ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్సై శ్రీకాంత్, గణేష్ కమిటీ సభ్యులు చందాపూర్ కైలాష్, ప్రకాష్, శంభు, నరసయ్య, ఆనందం, గంగాధర్, ప్రశాంత్, వెంకటేష్, సందీప్, ఈశ్వర్, విశాల్ శ్యామ్, తిరుపతి, తదితరులు ఉన్నారు.



కలెక్టర్ చౌక్‌లో రాస్తారోకో చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను సహించం

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న
● ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దహనం
● జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణుల ఆందోళనలు

ఆదిలాబాద్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను సహించేది లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం కాళేశ్వరం నివేదికను వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్‌చౌక్‌లో మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, ఘర్షణ, తోపులాట జరిగింది. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ శ్రేణులు దహనం చేశారు. బీఆర్ఎస్ శ్రేణుల రాస్తారోకోతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు పలు బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజి ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోస్తూ తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు గొప్ప సంకల్పంతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తే తెలివి తక్కువ కాంగ్రెస్ పార్టీ దీనిని వ్యతిరేకిస్తుందన్నారు. జస్టిస్‌ఘోష్ నివేదికలో అన్ని అవాస్తవాలే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారిన రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేసే విధంగా కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ మేధావులు, విద్యావంతులు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలన్నారు. ప్రధానిమోదీ, చంద్రబాబు, రేవంత్‌రెడ్డి చేతులు కలిపి కాళేశ్వరం ప్రాజెక్టుపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మెట్టు ప్రహ్లాద్, నారాయణ, దాసరి రమేష్, సాజిద్‌ఉద్దీన్, రాజన్న, కస్తాల ప్రేమల, దమ్మపాల్, పవన్‌నాయక్, సలాంపాషా, వసంత్, కరుణ పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సుంకిడి అంతర్ రాష్ట్ర రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు



సోనాల మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భీంపూర్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న యువకులు

జల దిగ్బంధం నుంచి కాపాడండి

బజార్‌హత్నూర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ముత్యంపేట, జవహర్‌నగర్ కాలనీలకు చుట్టూ వాగులతో జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నామంటూ వాగులపై వంతెనలు నిర్మించి తమను కాపాడాలంటూ మంగళవారం తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సయ్యలకు వేర్వేరుగా కాలనీ యువకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కాగా ఈ సందర్భంగా యువకులు వొర్ని రాము, నగేష్‌లు మాట్లాడుతూ ఎగువ భాగాన వర్షం కురిస్తే కూతవేటు దూరంలోనే ఉన్న తమ కాలనీలకు మూడు వైపులా వరద నీటి గండంతో భయం భయంగా గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు బ్యాక్ వాటర్ వరదలతో 300 కుటుంబాల పరిస్థితి ఆగమ్య గోచరంగ మారిందని వివరించారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ఆర్

● వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నివాళ్లర్పించిన కాంగ్రెస్ నాయకులు
● ఆదిలాబాద్‌లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి

ఆదిలాబాద్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుడిపెల్లినగేష్, సీనియర్ నేత గిమ్మ సంతోష్‌లు అన్నారు. మంగళవారం ప్రజాసేవ భవన్‌లో వైఎస్ఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ఆర్ చేసిన సేవలు,త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు ఇప్పటికి ప్రజల మధ్య ఉన్నాయన్నారు. వైఎస్ఆర్ పాలనతో సామాన్యుడికి ప్రభుత్వ ఫలాలు అందాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ ఇలా ఎన్నో పథకాలను తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందన్నారు. జిల్లాలో రిమ్స్ ఆసుపత్రితో పాటు మత్తడివాగు ప్రాజెక్టులను నిర్మించిన ఘనత వైఎస్ఆర్‌దేనన్నారు. వైఎస్ఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో సుధాకర్‌గౌడ్, దిగంబర్‌రావుపాటిల్, అజయ్, రఫిక్, రాంరెడ్డి, సాహెబ్‌రావు, లింగన్న, కయ్యుం తదితరులున్నారు.



వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

● వైఎస్ఆర్ సేవలు మరువలేనివి : బోరంచు

వైఎస్ఆర్ సేవలు ఎన్నటికి మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బోరంచు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు.మంగళవారం మావల మండలంలోని శ్రీకాంత్ రెడ్డి నివాసంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ఆర్ అని అన్నారు.ఆయన హాయాంలో చేపట్టిన జలయజ్ఞం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రజల దరికి చేరాయన్నారు.సామాజిక, ఆర్థికాభివృద్ధికి వైఎస్ఆర్ పునాది వేయడం జరిగిందన్నారు. ఇందులో ధర్మపురి చంద్రశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, మరసుకోల గౌతం, ఎస్కే హాలీం, సమీఉల్లాఖాన్, ఎండీ అఫ్సర్, దేవాజి, ప్రశాంత్, అక్షయ్, దినేష్, రాకేష్, తదితరులున్నారు.

ఆంధ్రజ్యోతి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి దినపత్రిక
నిజామాబాద్ ఎడిషన్‌లో పనిచేయడానికి
అనుభవం కలిగిన సబ్ ఎడిటర్లు కావలెను

- తెలుగు భాషపై పట్టు ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి.
- తెలుగు టైపింగ్, క్వార్క్ఎక్స్‌ప్రెస్, అడోబ్ ఫొటోషాప్‌లో నైపుణ్యం ఉండాలి.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన ఆకర్షణీయమైన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గత అనుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ : 04.09.2025
సమయం : మధ్యాహ్నం 3.00 గంటలకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్‌లు :
99854 11451, 99854 11452

ఆంధ్రజ్యోతి కార్యాలయం,
గొల్లపల్లిరోడ్, ధర్మారం (బి), మం॥ డిచ్‌పల్లి, జి॥ నిజామాబాద్.

మహిళా అధికారులూ శభాష్..

- కలెక్టర్, ఎస్పీల సమన్వయంతో సమస్యలు దూరం
- కష్ట సమయంలో ఎదురొడ్డి యుద్ధప్రాతిపదికన చర్యలు
- వరదల సమయంలో వారి పాత్రపై సర్వత్రా ప్రశంసలు


ప్రజలకు ధైర్యం చెప్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్


అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): వాళ్లిద్దరూ మహిళా అధికారులే.. పరిపాలన, శాంతిభద్రతలకు వారిద్దరు రెండు కళ్లలాంటివారు. ఒకరు సాధారణ పరిపాలనను పర్యవేక్షించే కలెక్టర్ అభిలాషఅభినవ్.. మరొకరు శాంతిభద్రతలను పరిరక్షించి ప్రజల భద్రతకు అండగా నిలిచే ఎస్పీ జానకీ షర్మిలలు. గతవారం క్రితం నిర్మల్ జిల్లాను భారీ వర్షం ముంచెత్తడంతో అందరూ ఇళ్లకే పరిమితం కాగా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల మాత్రం రాత్రింబవళ్లూ శ్రమించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తీసుకున్న చర్యలు అంతటా ప్రశంసలను అందుకుంటున్నాయి. భారీవర్షాలు కురవచ్చన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీ సాయంత్రం నుంచే అప్రమత్తమై అన్ని మండలాల తహసీల్దార్‌లను అలాగే పోలీస్‌స్టేషన్ల అధికారులను ముందస్తుగా అప్రమత్తం చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని గ్రామాలతోపాటు నిర్మల్ పట్టణంలోని పలు వార్డులలో వీరిద్దరూ వేరువేరుగా పర్యటించి జనాన్ని అలర్ట్ చేశారు. వాగులు ప్రవహించేచోట ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అక్కడే కాపలా ఉంచారు. ఈ ఇద్దరు అధికారులు సమన్వయంగా వ్యవహరిస్తూ నష్టం జరుగుతున్న ప్రాంతాలపై ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా మాదాపూర్ వారు ప్రవాహంలో ఎనిమిది మంది చిక్కుకున్న సమాచారం తెలుసుకున్న ఎస్పీ వెంటనే అక్కడికి చేరుకొని రెస్క్యూ టీం సహకారంతో ఆ ఎనిమిది మందిని జలగండం నుంచి కాపాడారు. సకాలంలో రెస్క్యూటీమ్ అక్కడికి చేరుకోకపోయి ఉన్నట్లయితే వారంతా వాగు దాటికి కొట్టుకుపోయేవారు. అలాగే నిర్మల్ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గంలో కామారెడ్డి వద్ద నేషనల్ హైవే రోడ్డు ధ్వంసం కావడంతో ఈ మార్గం గుండా ఏ ఒక్క వాహనాన్ని వెళ్లకుండా ఎస్పీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కొండాపూర్ వద్ద గల హైవేపై పోలీసు బారికేట్లను అడ్డంపెట్టి హైదరాబాద్ వైపు వెళ్లవద్దంటూ సూచనలు జారీ చేశారు. దీంతోపాటు అత్యవసరమైన వారిని కొండాపూర్ వైపు నుంచి ఖానాపూర్, జగిత్యాల, కరీంనగర్ మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు దారిమళ్లించారు. దీనికోసం ప్రత్యేకంగా రోడ్డు మ్యాప్‌ను సైతం అక్కడి హైవేపై ఏర్పాటు చేశారు. వీరిద్దరూ భారీవర్షంలోనే తడుస్తూ నిర్మల్‌లోని లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి జనానికి అండగా నిలిచారు.

రాత్రింబవళ్లూ శ్రమించి..

లక్ష్మణచాంద మండలం మునిపెల్లి గ్రామం వద్ద గోదావరి కుర్రులో చిక్కుకుపోయిన ముగ్గురిలో నుండి ఇద్దరినీ ముందుగానే కాపాడిన రెస్క్యూ టీం మరొకరిని కాపాడేందుకు 24 గంటల పాటు శ్రమించారు. చిమ్మ చీకట్లో ఎస్పీ, కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిలలు వర్షంలో తడుస్తూనే గొడుగుల సహాయంతో గోదావరి గట్టుపైనే ఉండి బాధితుడు శంకర్‌నాయక్‌ను కాపాడేందుకు ప్రయత్నించారు. ఎగువ నుంచి నది ప్రవాహం తీవ్రస్థాయిలో ఉన్న కారణంగా కుర్రులో చిక్కుకుపోయిన శంకర్ నాయక్‌కు సెల్ ఫోన్ లైట్ల ద్వారా ధైర్యం కల్పించారు. కుర్రుగట్టుపై ఉన్న శంకర్ నాయక్‌ను గుర్తించిన కలెక్టర్, ఎస్పీలు వేకువజామునే ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను అక్కడికి రప్పించారు. ఉదయం కూడా నదిఉధృతి తగ్గకపోవడంతో ప్రత్యేకంగా డ్రోన్‌ను గోదావరి వద్దకు రప్పించారు. అక్కడి నుంచే డ్రోన్ సహాయంతో బాధితుడు శంకర్ నాయక్‌కు బ్రేక్ ఫాస్ట్‌తోపాటు సెల్‌ఫోన్ కూడా పంపించారు. సెల్ ఫోన్ ద్వారా భయపడవద్దంటూ శంకర్‌నాయక్‌కు ఎస్పీ ధైర్యం కల్పించారు. ఫోన్‌లో అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. డ్రోన్ ఆపరేషన్ సక్సెస్ కావడంతో ఇక ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని రంగంలోకి దించేందుకు కలెక్టర్, ఎస్పీలు నిర్ణయించారు. నదిలో వరద ఉధృతి కొంచెం తగ్గుముఖం పట్టిన విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ జానకీ షర్మిల రంగంలోకి దిగి ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. దీని కోసం గాను ఒక ప్లడ్ బోట్‌లో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని గోదావరి కుర్రు వద్దకు పంపిబాధితుడు శంకర్ నాయక్‌ను ఆ ప్లట్ బోట్‌లో క్షేమంగా తీసుకువచ్చారు. కాగా ఈ మధ్యలో ఏదైనా ప్రమాదం జరిగితే మరో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాన్ని కూడా అక్కడ సిద్ధంగా ఉంచారు. అయితే బోట్‌లో శంకర్ నాయక్ క్షేమంగా తిరిగి రావడంతో ఎస్పీ సిబ్బందిని అభినందించి శంకర్ నాయక్‌కు అభినందనలు తెలిపి అక్కడి నుండి తీసుకువచ్చారు. ఇలా ఈ ఇద్దరు మహిళా ఉన్నతాధికారులు ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడమే కాకుండా భారీ వర్షాన్ని లెక్కచేయకుండా అదే వర్షంలో తడుస్తూ పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం పట్ల జిల్లా ప్రజలు వీరిద్దరి ధైర్య సాహసాలను అభినందిస్తున్నారు.

నో చెక్.. రైట్ రైట్..

(5వ పేజీ తరువాయి...)

అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

మొబైల్ స్క్వాడ్‌లతో నిఘా

సరిహద్దు చెక్‌పోస్టులను ఎత్తివేసిన తర్వాత కొంత కాలం పాటు మొబైల్ స్క్వాడ్‌లతో ప్రత్యేకంగా నిఘా సారించనున్నారు. పన్నులు చెల్లించి పర్మిట్ తీసుకోకుం డా రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనదారులకు ఆరు నెలల పాటు ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించనున్నారు. ఆ తర్వాత సరిహద్దులను దాటి వచ్చే వాహనాలను గుర్తించేందుకు ఆటో నెంబర్ ప్లేట్ రీడర్ (ఏఎన్‌పీఆర్) విధానంతో ప్రత్యేకంగా పర్యవేక్షిస్తారు. సరిహద్దుల్లో ఆధునాతన టెక్నాలజీ కలిగిన కెమెరాలను అమర్చి ఈమేజ్ ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించనున్నా రు. దీంతో వాహన నెంబర్ సహాయంతో ఇన్స్యూరెన్స్, ట్యాక్స్, పర్మిట్ అన్ని రకాల సమాచారాన్ని అధికారులు సేకరిస్తారు. అలాగే ఒక ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో ఎన్ఐసీలకు మైగ్రేషన్ పూర్తయిన తర్వాత రవాణా శాఖ ఉపయోగిస్తున్న ప్రస్తుత సాఫ్ట్‌వేర్‌ను ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానిస్తారు. ఏదైనా వాహనం నిబంధనలు ఉల్లంఘించి సరిహద్దులు దాటి వస్తే రవాణా శాఖ అధికారు లు గుర్తించి హ్యాండ్‌హెల్డ్ పరికరాల్లో నమోదుచేసి జరిమానాలు విధిస్తారు.

పర్యవేక్షణ బాధ్యతలకే పరిమితం

తనిఖీ కేంద్రాలను ఎత్తివేసిన తర్వాత రవాణా శాఖ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించనున్నారు. ప్రస్తుతం బోరజ్ చెక్‌పోస్టులో నలుగురు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు, ఆరుగురు అసిస్టెంట్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లు మొత్తం 10 మంది అధికారులు, మరో 10 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆన్‌లైన్ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాగానే అధికారుల పరిధిలో పన్నుల ఎగవేత, రోడ్డు భద్రత,సంబంధిత నేరాలను అరికట్టడం, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులను నిర్వహించాల్సి ఉంటుంది. వాహనదారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన వివిధ రకాల బకాయిలను సకాలంలో చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఇలాంటి చర్యలతో అధికారులు ఇక పర్యవేక్షణ బాధ్యతలకే పరిమితం కానున్నారు.

బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

సారంగాపూర్ , సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చించోలి(బీ) సమీపంలో గల మహాత్మాజ్యోతిబాపూలే బాలుర సంక్షేమ వసతిగృహాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పాఠశాల పరిసర ప్రాంతాలు, వంట గదిలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మెరుగైన వసతుల కల్పించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, కల్పిస్తున్న వసతులకు సంబంధించిన వివరాలను అడిగి ఉపాధ్యాయులకు తెలుసుకొని విద్యార్థులతో కలిసి సంపక్తి భోజనం చేశారు.

ఫోన్‌చోరీకి గురైతే సీఈఐఆర్‌లో నమోదు చేసుకోవాలి

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మొబైల్ ఫోన్ చోరీకి గురైతే సీఈఐఆర్‌లో నమోదు చేసుకోవాలని ఎస్పీ డా.జి.జానకీ షర్మిల తెలిపారు. జిల్లా పరిధిలో చోరీ అయిన 65 మొబైల్ ఫోన్లను మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితులకు అందజేసినట్లు ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా 1631 ఫోన్లను రికవరీ చేసినట్లు చెప్పారు.

గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలి

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాతంగా నిర్వహించాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో నిర్మల్ నగర గణేష్ ఉత్సవ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండలి నిర్వాహకుల సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పాల్గొని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు మూర్తిప్రభాకర్, గౌరవ అధ్యక్షుడు పతికే రాజేందర్, నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, అయ్యన్నగారి రాజేందర్, ఒడిసెల అర్జున్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన శోభాయాత్రను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేకపూజలు చేశారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

సోన్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయాగ్రామాల్లో ఇటీవల కురిసిన భారీవర్షాలతో పంటనష్టం జరిగిన ప్రదేశాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ క్షేత్రపర్యటన చేశారు. ప్రాథమిక అంచనా ప్రకారం పంటనష్టం అంచనా వేశారు. 550 ఎకరాల్లో వరి, 20 ఎకరాల్లో పత్తి, 500ల ఎకరాల్లో సోయాబీన్, 1430 ఎకరాల్లో మొక్కజొన్నకు నష్టం జరిగినట్లు అంచనా వేసినట్లు అధికారులు తెలిపారు.

ఆడేగజేందర్‌ను కలిసిన బీసీ సంఘం నాయకులు

నేరడిగొండ,సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొందిడి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్‌ను తేజాపూర్ బిసి సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఒక్కొకటిగా సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా లేని అభివృద్ధి కేవలం 20నెలల్లో అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో బిసి సంఘ సభ్యులు వంజరి మల్లేష్, చాకలి రమేష్, సంతోష్, చాకలి గంగయ్య, ఓయలు, అర్జున్, వంజరి బుచ్చన్న, కుర్మా మల్లేష్, తెనుగు విలాస్, వడ్ల కిష్టయ్య, వంజరి మహదూ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ చిరస్మరణీయుడు


మాట్లాడుతున్న నారాయణరావ్ పాటిల్

భైంసా,సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూర్చిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సదాచిరస్మరణీయుడని ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పేర్కొన్నారు. మంగళవారం భైంసాలోని కమలజిన్నింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108అంబులెన్స్ సేవలు, ఉచిత విద్యుత్ తదితర పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజానీకం కలలను సాకరం చేసిన మహనీయుడి వైఎస్ఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో భైంసా ఆత్మాకమిటీ చైర్మన్ సిద్దంవార్ వివేక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ సయ్యాజీ భోజరామ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: మండల కేంద్రం కుబీర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బషీరుద్దిన్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భైంస్సా ఆత్మచైర్మన్ వివేకానంద, నాయకులు బంక బావు, ఆత్మడైరెక్టర నరేందర్, నారా పరుశురాం, దుగ్గే సందీప్, రాథోడ్ లవకుష్, భూషణ్, వెన్నెల సతీష్, ఇమ్రానుద్దిన్, పడిపల్లి బాబు తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలో వైఎస్ఆర్ వర్ధంతి మండల కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దుర్గం మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండా నరేష్, తాజా మాజీ ఎంపీపీ సింగరికిషన్ నాయకులున్నారు.

సోన్: మండలంలోని మాదాపూర్‌లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించినట్లు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సమరసింహారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రాజనర్సింహ, గంగారెడ్డి, ప్రేమ్, రాజు, రితీష్, కాంగ్రెస్ నా యకులు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండరూరల్: సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వైఎస్ఆర్ వర్ధంతిని నిర్వహించారు. సిరికొండ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎండీ రంజాన్ ఆధ్వర్యంలో డా.వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బొడ్డు నవీన్, మాజీ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, ఆత్మ డైరెక్టర్ జింక మల్లేష్, సతీష్, తదితరులున్నారు.

ఉట్నూర్: మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని యువజన కాంగ్రెస్‌ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు లింగంపల్లిచంద్రయ్య, మహ్మద్ ఇక్బాల్, దాసండ్ల ప్రభాకర్, దుట రాజేశ్వర్, కొడప శ్రీకాంత్, లాజర్, మహేందర్, దేవానందం, ఉమేష్, అన్సారీ, భాస్కర్, లింగన్న, తిరుపతి, పైకు మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అరకిల్ల పరమేశ్వర్ రావ్, తదితరులున్నారు.

బజార్‌హత్నూర్: మండలకేం ద్రంలో మంగళవారం కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి నిర్వహించి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ సేవలను గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్స య్య, పలువురు గుర్తుచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జల్కె పాండురంగ్, ప్రకాష్, కానిందే మాధవ్, మారుతి, సల్మాన్, పాండురంగ్, రజాఖ్, గంగాధర్, సందీప్‌లు ఉన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీటీసీ కుర్మా మహేందర్, ఇచ్చోడ మాజీ ఎంపీటీసీ జాహిద్, సీనియర్ నాయకులు బొజ్జా సాయన్న, ఆసిఫ్ ఖాన్, మురళి గౌడ్, రమేష్, భీమరాజ్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

ఇంద్రవెల్లి: పేదల కోసం నిరంతరం పాటుపడిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో వైఎస్ఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ జహార్, సీనియర్ నాయకుడు మీర్జా యాకూబ్ బేగ్, సోమోరే నాగోరావు, సోన్ కాంబ్లే జితేందర్, పడ్ వరుణ్ పటేల్, ఎండీ జునైద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటన

లక్ష్మణచాంద, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. తిరుపెల్లివాగు బ్రిడ్జి, చామన్‌పెల్లి వాగు బ్రిడ్జిలను పరిశీలించారు. వరద ఉధృతితో వాగు పైనుంచి నీరు రావడంతో రాకపోకలకు, చుట్టుపక్కల పొలాలు ముంపునకు గురవుతున్నాయని తెలపడంతో శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే చింతల్‌చందా, మునిపెల్లి, ధర్మారం, పార్‌పెల్లి గ్రామాల్లో గోదావరి వరద ఉధృతికి నీట మునిగిన పంటలను పరిశీలించారు. రైతులు అధైర్యపడకూడదని తాము అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, నాయకులు రావుల రాంనాథ్, అయిండ్ల భూపాల్‌రెడ్డి, ముత్యంరెడ్డి, అడ్వాల రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు గాండ్ల చిన్నయ్య, నాయకులు శ్రీధర్‌రెడ్డి, సురేష్, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి నిధులు మంజూరు

నిర్మల్‌రూరల్: నియోజకవర్గంలో సీఆర్‌ఆర్ఎస్‌సీపీ గ్రాండ్ ద్వారా ఎస్సీ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి రూ.5 కోట్లు మంజూరు అయినట్లు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. రూరల్‌లో న్యూ పోచంపాడ్, అనంతపేట్, కౌట్ల(కే), భాగ్యనగర్, సారంగాపూర్ మండలంలోని గొడిసెరా, కంకెట, నారాయణపల్లె, వైకుంఠాపూర్, వంజర్, నేతాజీ నగర్, లక్ష్మణచాంద మండలంలోని బోరిగాం, కంజర్, చింతల్‌చందా, చామన్‌పెల్లి, తిరుపెల్లి, మామడ మండలంలోని టెంబుర్ని, ఆదర్శనగర్, న్యూ లింగంపల్లి, దిలావర్‌పూర్‌లోని కంజర్, కదిలి గ్రామాలకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు చేపట్టండి

- సీఎంకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ విన్నపం

ఖానాపూర్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ నియోజకవర్గంలో పంటనష్టపోయిన రైతులకు త్వరగా పరిహారం అందేలాచర్యలు చేపట్టాల ని సీఎం రేవంత్‌రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ కోరారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ఖానాపూర్ నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. భారీవర్షాలకు రోడ్లు, వంతెనలు దెబ్బతిని ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లలేని పరిస్థితులున్నాయని రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరీ చేయాలని కోరినట్లు చెప్పారు.

డిజిటల్ క్రాప్ట్ ఎస్టిమేషన్ సర్వేను పక్కాగా చేపట్టాలి

- కలెక్టర్ అభిలాష అభినవ్


మాట్లాడుతున్న కలెక్టర్

నిర్మల్‌టౌన్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న డిజిటల్ జనరల్ క్రాప్ట్ ఎస్టిమేషన్ సర్వేను పకడ్బందీగా పూర్తిచేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ంలో కలెక్టర్ పాల్గొన్నారు. సర్వే ప్రక్రియలో ప్రతీ అధికారిపూర్తి అవగాహనతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. 68పంటలపై ఈ సర్వే నిర్వహించాలని, రైతులసమస్యలను తెలుసుకొని సరైనఅంచనాలు అందించడం ప్రధానలక్ష్యమని తెలిపారు. సర్వేచేసి, నివేదికలను సిద్ధం చేసి పంపాలని కలెక్టర్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో జిల్లాప్రణాళిక అధికారి జీవరత్నం, వ్యవసాయశాఖ అధికారి అంజిప్రసాద్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్ వినాయక నిమజ్జన పూజా కార్యక్రమం

నిర్మల్‌రూరల్: కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం సాయంత్రం వినాయక నిమజ్జన పూజాకార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ అభిలాష అభినవ్ వేదమంత్రాల మధ్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగులు, సిబ్బంది వినాయక్ సాగర్ (బంగల్‌పేట్) చెరువులో గణనాథుడి నిమజ్జనం చేశారు.

గుండెపోటుతో మహిళా కండక్టర్ మృతి

ఉట్నూర్, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ఉట్నూరు ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ మహిళా కండక్టర్ వసుమతి(45) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డిపో సూపరిండెంట్ శకుంతల రాజన్న, టిఐ శ్రీ స్వామిలు మృతురాలి ఇంటికి వెళ్లి వసుమతి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల కోసం వసుమతి భర్త వెంకట్‌కు రూ.30 వేలు అందించారు.

బీఆర్‌ఎస్ నాయకులపై కేసు నమోదు

బోథ్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి అసభ్యకరంగా విమర్శలు చేసిన 10మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

కుంటాలలో డ్రైడే

కుంటాల, సెప్టెంబరు2(ఆంధ్రజ్యోతి): కుంటాలలో మంగళవారం డ్రై డేను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇంటి ముందర పాత టైర్లలో, ఖాళీ కుండీలలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు.

భక్తితోపాటు విద్య నేర్చుకోవాలి : ఎంపీపీ

బోథ్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): యువకులు భక్తి భావనతో పాటు విద్యను అభ్యసించాలని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ వేడుకున్నారు. మంగళవారం మండలంలోని పరుపులపల్లి గ్రామాన్ని సందర్శించారు. ధృఢ సంకల్పంతో చదివి ఎదగాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


హనుమాన్ చాలీసా పఠనం చేస్తున్న విద్యార్థులు

జై భజరంగబళీ..

- 1008 మంది విద్యార్థులతో హనుమాన్ చాలీసా పఠనం
- అబ్బురపర్చిన భక్తిగేయాల నృత్య ప్రదర్శనలు

భైంసా, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): భైంసాలో మంగళవారం హిందూ ఉత్సవ సమితి, వ్యవసాయ మార్కెట్ గణేష్ మండలి సంయుక్తంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు అలరారించాయి. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని స్థానిక గాంధీ గంజ్ ఆవరణలో సాయంత్రం సామూహిక హనుమాన్ చాలీసాపఠనం, భక్తిగేయాలపై నృత్య ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తిగేయాలపై 501మంది విద్యార్థులు చేపట్టిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వినాయకుడు, సరస్వతీమాత, శివుడు, పార్వతీదేవీ, ఛత్రపతి శివాజీ, మునులు, రుషులు తదితర వేషధారణాలతో నృత్య ప్రదర్శనలు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ ప్రతినిధి రాజోలి దిగంబర్ మాట్లాడుతూ హనుమాన్‌చాలీసా పఠనంతో అపారమైన ఆధ్యాత్మిక శక్తి పెంపొందుతుందని అన్నారు. హిందూ ఉత్సవ సమితి భైంసా అధ్యక్షుడు పెండెపు కాశీనాథ్, వ్యవసాయ మార్కెట్ గణేష్ మండలి ప్రతినిధి శివబచ్చువార్‌లు మాట్లాడుతూ సమాజంలో భక్తిభావాలు, ఆధ్యాత్మికత, సత్సంకల్పాలను పెంపొందింపజేసేందుకు వినాయక చవితి వేడుకల్లో పలు కార్యక్రమాల నిర్వాహణకు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ పరిధిలోని మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు, గణేష్ మండలి సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ హిందూ ఉత్సవ సమితి, వ్యవసాయ మార్కెట్ గణేష్ మండలి జ్ఞాపికలు బహూకరించింది.


నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్న విద్యార్థులు

భైంసా, ఖానాపూర్‌లో బీఆర్‌ఎస్ ఆందోళనలు


ఖానాపూర్‌లో రాస్తారోకో చేస్తున్న దృశ్యం



భైంసాలో నినాదాలు చేస్తున్న నాయకులు

భైంసా, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరంపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ భైంసాలో మంగళవారం ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి ప్రతినిధులు డా.కిరణ్ కొమ్రేవార్, విలాస్ గాదేవార్, లోలం శ్యాంసుందర్‌ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రధాన రోడ్డు మార్గంలో ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తు ర్యాలీ చేపట్టారు. అనంతరం జాతీయ రహదారి మార్గానికి వెళ్లి రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రతినిధులు విలాస్ గాదేవార్, లోలం శ్యాంసుందర్, డా. కిరణ్ కుమార్‌లు మాట్లాడారు. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన తీరును మార్చుకుని కాళేశ్వరంపై అక్రమంగా పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. జాతీయ రహదారిపై బీఆర్ఎస్ రాస్తారోకోతో ట్రాఫిక్ స్తంభించిపోయి రోడ్డుకు ఇరువైపుల వాహనాలు బారులుతీరాయి. దీంతో ప ట్టణ సీఐ గోపీనాథ్ ఘటనాస్థలికి వెళ్లి ఆందోళనకారులను సముదాయించి రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు రావుల పోశె ట్టి, నంగి రాజేష్, కుంటాల మండలం ప్రతినిధులు రజినికాంత్, కృష్ణ పాల్గొన్నారు.

బాదనకుర్తి వద్ద గోదావరి వంతెనపై ఆందోళన

ఖానాపూర్: ఖానాపూర్‌లో గులాబీ దళం కదం తొక్కింది. బీఆర్ఎస్ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెట్టి కేసును సీబీఐకి అప్పగిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఖానాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్ర పూరిత చర్యలకు నిరసనగా కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం నిర్మల్, జగిత్యాల జిల్లాల సరిహద్దు గ్రామమైన ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి వద్ద గోదావరినది వంతెనపై బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఖానాపూర్, పెంబి, కడెం, దస్తురాబాద్ నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. ముఖ్య నాయకులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. బాదనకుర్తి వంతెన వద్ద ఆందోళన చేయడంతో సుమారు రెండు కిలో మీటర్లకు పైగా వాహనాలు నిలిచాలి. ఈ క్రమంలో పోలీసులకు బీఆర్ఎస్ నాయకులకు మధ్య కొంత ఘర్షణ చోటుచేసుకుంది. కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ ఎంపీపీ మోహిద్, కడెం మాజీ ఎంపీపీ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్దుల్ ఖలీల్, బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దిలావర్‌పూర్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ మాతృమూర్తిని రాహుల్ గాంధీ దూషించడాన్ని నిరసిస్తూ మంగళవారం సిర్గాపూర్‌లో 61వ జాతీయ రహదారిపై బీజేపీ కార్యకర్తలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సామ రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా ఎన్నికల్లో గెలిచే సత్తా లేని కాంగ్రెస్ పార్టీ బీహార్ ఎన్నికల్లో అసత్యాలు, అబద్ధాలు ప్రచారం చేస్తూ సాక్షాత్తు ప్రధాన మంత్రి మోదీ మాతృమూర్తిపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం రాహుల్ గాంధీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను యావత్ సమాజం ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలోనే భారత దేశాన్ని అగ్రస్థానంలో, విశ్వ గురువుగా నిలబెట్టేందుకు మోదీ అహర్నిశలుగా కృషి చేయడాన్ని జీర్ణించుకోలేని రాహుల్ ప్రధాన మంత్రి మోదీ తల్లిని అసభ్య పదజాలం ఉపయోగించి తనస్థాయిని తానే దిగజార్చుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ కుటిల యత్నాలను తిప్పికొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు అయిండ్ల నర్సారెడ్డి, మాజీ మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి శైలేశ్వర్, లక్ష్మణ్, సీనియర్ నాయకులు నల్ల నరేష్ రెడ్డి, శంకర్‌రెడ్డి, హరీష్, యువనాయకులు శ్రీకాంత్ రెడ్డి, నల్ల రాజు, రాము, నిషాంత్ రెడ్డి, నవీన్, ఉదయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్న నాయకులు

బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

బోథ్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ బొర్రా రాజు యాదవ్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలోనే మొదటిసారి బీసీలు రాజకీయంగా ఎదగాలన్న ధృక్పథంతో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కోసం అసెంబ్లీలో తీర్మానించడం జరిగిందని, రిజర్వేషన్లు అమలు కావడం వల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహమ్మద్, మెరుగు భోజన్న, షేక్ అబూ, నారాయణ, యూసుఫ్, రాజశేఖర్, విట్టల్, రాజేశ్వర్, గంగారెడ్డి, తదితరులున్నారు.

శిథిలావస్థలో కార్యాలయాల భవనాలు

- ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఏజెన్సీలో పలుచోట్ల భయాందోళనలో ఉద్యోగులు
- కొత్త భవనాలు మంజూరు చేయాలంటున్న ఆదివాసీ గిరిజనులు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఉట్నూర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాల భవనాలు శిథిలదశకు చేరుకోవడంతో ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు పూర్తిగా అధ్వానంగామారాయి. ఉట్నూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆరు దశాబ్దాల కంటే ముందే ప్రభుత్వం నిర్మించింది. తహసిల్దార్ కార్యాలయంలోనే ఒకపక్క ట్రెజరీ కార్యాలయం కూడా కొనసాగేది. కార్యాలయం ఆవరణలోనే తహసీల్దార్ నివాసగృహం కూడా ఉండేది. మండల వ్యవస్థ లేని సమయంలో ఉమ్మడి జిల్లాలోని ప్రస్తుత లింగాపూర్ మండలం సిర్పూర్‌యు, జైనూర్, గాదిగూడ, నార్నూరు, ఇంద్రవెల్లి, ఉట్నూరు మండలాలకు చెందిన గ్రామాలు అన్నీ ఉట్నూరు తహసీల్దార్ పరిధిలో ఉండేవి. తాలూకా వ్యవస్థ ఉన్న అధికారులు పరిపాలన సాగించే వారు. ఆరు దశాబ్దాల కంటే ముందు ఉన్న ఈ కార్యలయ భవనం ప్రస్తుతం శిథిల దశకు చేరుకోవడంతో వర్షపునీరు ఊరుస్తూ గోడలన్నీ పదును పట్టుకొన్ని ఎప్పుడు కూలుతుందోనని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఈ కార్యాలయం భవనం శిథిలం కావడంతో ట్రెజరీ కార్యాలయాన్ని ఉన్నత అధికారుల ఆదేశాలతో ఐటీడీఏ ప్రాంగణంలోకి ట్రెజరీ అధికారులు మార్చారు. ప్రస్తుతం మండల వ్యవస్థ కొనసాగుతున్నప్పటికీ కొత్త కార్యాలయ భవనం మంజూరు చేయలేదు. తహసీల్దార్ నివాస భవనం సైతం నేలమట్టం కావడంతో అదేస్థలంలో ప్రభుత్వ ట్రెజరీ కార్యాలయ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసి అదే స్థలాన్ని కేటాయించింది. కానీ తహసీల్దార్ కార్యాలయం భవనానికి మాత్రం కొత్త భవనం మంజూరు చేయలేదు. ఫలితంగా పనిచేసే ఉద్యోగులతో పాటు కార్యాలయానికి వస్తున్న ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇది ఇలా ఉండగా మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న పశువైద కేంద్రం సైతం ఆరు దశాబ్దాల కంటే ముందే నిర్మించడంతో ఈ భవనాకి సైతం పగుళ్లు తేలాయి. అదేవిధంగా వర్షాలకు ఊరుస్తుందడంతో పాటు వర్షపు జల్లులు పశువైద్య కేంద్రంలోని గదుల్లో పడడంతో కార్యాలయ పరికరాలు వస్తువులు చెడిపోతున్నాయి. ఇందులో పనిచేసే సిబ్బంది సైతం బిక్కుబిక్కుమంటూ కాలం నెట్టుకొస్తున్నారు. దీని సమీపంలోనే ఉన్న ఐసీడీఎస్ సీడీపీవో కార్యాలయ భవనం ఆలనాపాలన లేకపోవడంతో శిథిలదశకు చేరుకుంది. ఈ కార్యాలయాన్ని ఐటీడీఏ ప్రాంగణంలోకి మార్చడంతో ఈ భవనం అధ్వానంగా మారింది. సీడీపీవో కార్యాలయం ఐటీడీఏ ప్రాంగణంలోకి మార్చిన నాటి నుంచి కార్యాలయానికి వచ్చే అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆయాలకు దూరం కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండుకు సమీపంలో ఉన్న కార్యాలయాన్ని ఐటీడీఏకు మార్చడంతో పనుల కోసం రావాలంటే ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. అంగన్‌వాడీ టీచర్ల బాధలు తీరాలన్నా.. సీడీపీవో భవనం బాగుండాలన్నా.. తిరిగి కార్యాలయాన్ని సొంత భవనంలోకి మార్చేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.



ఇటీవల వర్షాలకు ఊరుస్తున్న పశువైద్య కేంద్రంలో చెడిపోతున్న పరికరాలు



ఉట్నూర్‌లో శిథిల దశలో తహసీల్దార్ కార్యాలయ భవనం



ఉట్నూర్‌లోని పశువుల ఆసుపత్రి భవనం



అధ్వానంగా ఐసీడీఎస్ సీడీపీఓ కార్యాలయ భవనం

నూతన భవనాలు మంజూరు చేయాలి

ఆరు దశాబ్దాలకంటే ముందే నిర్మించిన భవనాలు శిథిల దశకు చేరుకున్నందున ప్రభుత్వం నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు, ఉద్యోగులు కోరుతున్నారు. పాత భవనాల్లో పని చేయడం ఇబ్బందిగా ఉండడంతో పాటు ప్రజలు కార్యాలయాలకు రావాలంటే భయపడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి, పశువైద్య కేంద్రానికి నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసేలా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.



చెరువు మధ్యలో సిరిచెల్మ మల్లికార్జునస్వామి ఆలయం

చుట్టూ చెరువు.. మధ్యలో మల్లన్న

- విలువైన శిల్పసంపదకు మారుపేరు సిరిచెల్మ మల్లికార్జునస్వామి ఆలయం
- చెరువు దాటితేనే పరమశివుడి దర్శనం

ఇచ్చోడ, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): చరిత్ర కలిగిన అతి పురాతన చెరువు.. ఎంతో విలువైన శిల్పసంపదకు నిలయం సిరిచెల్మ మల్లికార్జున స్వామి చారిత్రక ఆలయం. ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామంలోని విశాలమైన చెరువు మధ్యలో మల్లికార్జునస్వామి (శివాలయం) ఉంది. వర్షాకాలంలో శివుడి దర్శనానికి తెప్పల సహాయంతో ఆలయానికి వెళ్తుంటారు ఇక్కడి భక్తులు. శతాబ్దాల కింద ఇక్కడ పరమశివుడు లింగరూపంలో వెలిశాడని స్థానికుల నమ్మకం. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ చారిత్రాక ఆలయానికి ఎంతో పవిత్రత ఉందని భక్తుల విశ్వాసం. ఎతో మహిమ గల మల్లన్న అని భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్లన్న ఆలయం చుట్టూ నీరు నిల్వ ఉండటంతో వానాకాలం శివుడి దర్శనానికి చెరువు దాటి వెళ్లాల్సిందేనని చెబుతున్నారు భక్తులు. కాగా, ఇదంతా పర్యాటకులకు అధ్యాత్మిక భావనను పంచుతాయి. అయితే, సోమవారం కురిసిన భారీ వర్షానికి మల్లన్న చెరువు నిండుకుండలా మారింది.

తాంసిలో భజన పోటీలు

తాంసి రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని తాంసి మండల కేంద్రాల్లో భజన పోటీలు నిర్వహించారు. గ్రామంలోని కొమ్ములు సవారి బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఈ కార్యక్రమానికి నిర్వాహకులు శ్రీకారం చుట్టారు. గత ఐదు రోజుల నుంచి నిర్వహించిన ఈ భజన పోటీలు మంగళవారం ముగిశాయి. స్థానిక సుందర చైతన్య సత్సంగం భజన మొదటి ప్రాధాన్యంలో నిలిచింది. రెండవ స్థానంలో కొత్తవాడకు చెందిన భజన సంఘం బహుమతిని అందుకుంది. నిర్వాహకులు వీరికి ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు. గ్రామస్థులతో పాటు మహారాష్ట్ర వాసులు సైతం పెద్దఎత్తున హాజరయ్యారు. నిర్వాహకులు జింక సతీష్, జింక రాకేష్, గోవర్ధన్, ఆటో శ్రీకాంత్, కల్లెం రాకేష్ సోమ పొచ్చా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కొమ్ములు సవారి గణేష్ మండపం వద్ద భజన నిర్వహిస్తున్న భక్తులు

సాదా బైనామా.. హక్కులపై ధీమా



● వరి పంట సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రం

- పాత దరఖాస్తులకే ప్రాధాన్యం దక్కుతుందా..?
- జిల్లాలో 2020కి ముందు పెండింగ్‌లో ఉన్నవి 6 వేలకు పైగా దరఖాస్తులు
- తాజాగా ప్రజా పాలనలో 2,663 దరఖాస్తుల స్వీకరణ

ఖానాపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): భూ కొనుగోళ్ల సమయంలో తెల్ల కాగితాలపై రాసుకున్న ఒప్పందాల క్రమబద్ధీకరణకు ఇక సానుకూల పరిస్థితులు నెలకొన్నట్లేనా అనే ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల వెలువడిన కోర్టు తీర్పుతో దరఖాస్తుదారులలో ఊరట నెలకొంది. సాదా బైనామాలతో తాము కొనుగోలు చేసిన భూములకు 2020 నుండి హక్కుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఊరట లభించనుంది. దీంతో తాజాగా హైకోర్టు సాదాబైనామా రైతులకు 13-బి ప్రొసీడింగ్స్ జారీ చేయడానికి అనుమతించిందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలకు మోక్షం లభించనుంది.



భూ భారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు(ఫైల్)

పెండింగ్‌లో 9 వేల దరఖాస్తులు

నిర్మల్ జిల్లాలో సుమారు 9 వేల వరకు సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 2020కి ముందు జిల్లా వ్యాప్తంగా 6 వేలకు పైగా సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో 410 గ్రామాల్లో ప్రజా పాలన రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు అధికారులు చెబుతున్నారు. 410 రెవెన్యూ సదస్సుల్లో ఆయా భూ సమస్యలతో 16,855 దరఖాస్తులు రాగా అందులో 2,663 దరఖాస్తులు సాదా బైనామాల క్రమబద్ధీకరణ కోసం వచ్చినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నారు.



● వ్యవసాయ భూమిలో విత్తనాలు వేస్తున్న రైతులు(ఫైల్)

ప్రభుత్వ నిర్ణయంపైనే ఆశలు

సాదా బైనామాల విషయంలో న్యాయపరమైన చిక్కులు తొలగిపోయిన నేపథ్యంలో ఇక ప్రభుత్వం ఏ విధమైన మార్గదర్శకాలను రూపొందించనుందోనని పలువురు ఆసక్తితో వేచి చూస్తున్నారు. సాదా బైనామాలకు సంబంధించి 2020 వరకు తీసుకున్న దరఖాస్తులను మాత్రమే పరిగణలోకి తీసుకుంటారా... లేక తాజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను సైతం క్రమబద్ధీకరిస్తారా అనే అంశంపై స్పష్ట రావాల్సి ఉంది.

లావణి పట్టాల విషయంలో నిర్ణయం తీసుకోవాలి

: నంది రామయ్య, ఏఐయూకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



లావణి పట్టాల విషయంలో ప్రభుత్వం రైతులకు అనుకూల నిర్ణయం తీసుకోవాలి. కొనుగోలు చేసిన వారు నిరుపేదలైతే వెంటనే సదరు భూమికి వారికి క్రమబద్ధీకరించి యాజమాన్యపు హక్కులు కల్పించాలి. అత్యవసర సమయంలో నిరుపేదలు తమకున్న లావణి పట్టా భూమిని అమ్ముకోలేని పరిస్థితులు ఉండడంతో క్షేత్రస్థాయిలో పలువురు ఇబ్బందులు పడుతున్నారు.

ఇంకా మార్గదర్శకాలు రాలేదు

: రత్న కళ్యాణి, ఆర్డీవో, నిర్మల్



సాదా బైనామాలపై ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి గైడ్‌లైన్స్ రాలేదు. ప్రభుత్వం విధివిధానాలను రూపొందించిన తర్వాత సాదా బైనామాల క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతాం.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి మౌనిక



హాజరైన ఉద్యోగులు

బాలల హక్కుల పరిరక్షణతో పాటు భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి : న్యాయాధికారి

ఉట్నూర్ సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): బాలల హక్కుల పరిరక్షణ, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఉట్నూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పొన్నపల్లి మౌనిక అన్నారు, మంగళవారం ఆదిలాబాద్ జిల్లా డబ్ల్యూ.సి.డి.,ఎస్.సి.శాఖ ఆధ్వర్యంలోఉట్నూర్ డివిజనల్ పరిధిలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు ఉట్నూరు మండల కేంద్రంలోని కొమురం భీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఏఎస్పీ కాజల్‌సింగ్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్‌జడ్జి మాట్లాడుతూ బాలల భద్రతకు చేపట్టవలసిన అంశాలు, ఫోక్సో చట్టం ప్రాధాన్యతను శిక్షణ తరగతులలో ఉపాధ్యాయులు తెలుసుకోవాలన్నారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ బాలలపై వేదింపులు జరిగినప్పుడు సామాజికంగా సమస్యలు ఎదురవుతాయని భయపడకుండా చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు బాలబాలికలకు అవగాహన కల్పించి ప్రోత్సాహం కల్పించాలన్నారు. ఏఎస్పీ కాజల్ సింగ్ మాట్లాడుతూ ప్రతీనెల కనీసం 2/3 కేసులు ఫోక్స్ చట్టం కింద నమోదు అవుతాయని, సోషల్ మీడియా, మొబైల్ ప్రభావంతో లైంగిక వేధింపుల సంఘటనలు అతి చిన్న వయసులో పాల్పడడం ద్వారా బాల్యం ఉన్నత ఆశయాలను కోల్పవడమే కాకుండా జైలు జీవితం ద్వారా వారి తల్లిదండ్రులకు బాధను కదిలిస్తారన్నారు. ఇలాంటి చర్యలు జరగకుండా ఉపాధ్యాయులు విద్యార్థులతో సన్నిహితంగా ఉంటూ బాల్యం నుంచి సన్మార్గంలో నడిచే విధంగా వారికి అవగాహన కల్పించాలని అన్నారు. సీడీపీఓ ఉమ, ఏఎస్ఎంఓ జగన్, బాలల పరిరక్షణ అధికారి రమణ, శిక్షణ రిసోర్సెస్ డాక్టర్ రాము, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ ఉద్యోగుల హామీలను నెరవేర్చాలి'

ఆదిలాబాద్ టౌన్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్ అన్నారు. మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆదిలాబాద్ రీజియన్ 2వ మహాసభలను జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో ఎదుట సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా మహాసభలు జరిగే సభ స్థలికి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడారు. ఇందులో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటయ్య, సిర్ర దేవేందర్, వెంకటి గౌడ్, శ్రీనివాస్, శంకర్, అశోక్, నజీం, ఎస్కే పాషా, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఉట్నూర్ ఏజెన్సీలో భారీ వర్షం

- సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు ఏకధాటిగా కురిసిన వర్షం
- రోడ్డుపై బస్సు చెడిపోవడంతో 15 గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్

ఉట్నూర్, సెప్టెంబరు 2(ఆంధ్రజ్యోతి): ఉట్నూరు ఏజెన్సీలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి మంగళవారం ఉదయం 5 గంటల వరకు ఎడతెరిపి లేకుండావర్షం కురవడంతో పంటపొలాల్లో నీరు చేరి రైతులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఉన్న వాగులు పొంగి ప్రవహించాయి. మండలంలోని రామలింగంపేట సమీపంలో ఉన్న జేసిఎస్ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో వరదనీరు కాలువ ద్వారా వెళ్లకుండా కాళీ ప్రదేశంలో ఉండడంతో వరద నీరు రోడ్డు పై ప్రవహించింది, ఆర్ అండ్‌బి రోడ్డు పక్కన వరద నీరు ప్రవహించడానికి కాలువలు లేకపోవడంతో ఇలాగే రోడ్డుపై నీరు ఉంటే ఆదిలాబాద్ ఉట్నూరు మధ్య ఉన్న ప్రధాన రహదారి తెగిపోయే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు. ఆర్ అండ్‌బి అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు చెడిపోకుండాచూడాలని వారు కోరుతున్నారు. ఏజెన్సీలోని ఉట్నూరులో 103.2 మిల్లీమీటర్లు, ఇంద్రవెల్లిలో 110, నార్నూర్లో 87.4, గాదిగూడాలో 45.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది.



బీర్సాయిపేట్ వద్ద చెరువు వద్ద రోడ్డుపై చెడిపోయిన ప్రైవేట్ బస్సు



...అడవిలో నిలిచిపోయిన బస్సులు, లారీలు

● **రోడ్డుపై చెడిపోయిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు**

ఉట్నూరు నుంచి కడెం ఖానాపూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఉట్నూరు మండలంలోని బీర్సాయిపేట సమీపంలో ఉన్న పెద్దచెరువు ప్రాంతంలో ఉట్నూరు-జన్నారం ప్రధాన రహదారిపై రిపేర్లు ఏర్పడి రోడ్డు మధ్యలో నిలిచిపోయింది. రాత్రి 9 గంటలకు ఉట్నూర్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. రాత్రి 9గంటలకు బస్సు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇళ్లకు చేరుకొని ఇతర బస్సుల్లో వేరే మార్గంలో వెళ్లిపోయారు. ఉట్నూర్ డిపో నుంచి వెళ్లాల్సిన ఒక్క బస్సు వెళ్లలేదు. మంగళవారం ఉదయం సైతం ట్రావెల్స్ బస్సును తొలగించకపోవడంతో ఉదయం బస్సులను అధికారులు రద్దు చేశారు. సోమవారం రాత్రి తిరుగు ప్రయాణంలో ఉన్న ఆదిలాబాద్ ఉట్నూర్ డిపో బస్సులు రాత్రి నుంచి అక్కడే నిలిచిపోయాయి. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును 15గంటల ట్రాఫిక్ జామ్ అనంతరం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి బస్సు రాకపోకలు ప్రారంభమయ్యాయి. అంతేకాకుండా ఆదిలాబాద్ నుంచి మంచిర్యాల కరీంనగర్ హన్మకొండతో పాటు తదితర ప్రాంతాలకు వెళ్లి ఆర్టిసి బస్సులు అధికారులు ఉట్నూరులో నిలిపివేశారు. క్రేన్ ద్వారా బస్సును తొలగించిన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు తిరిగి బస్సులను పునరుద్ధరించారు.





రైల్వే ట్రాక్‌ను సరి చేసే పనిలో కార్మికులు

రైల్వే భద్రతకు వెన్నుముక

- వర్షంలోనూ అలసట లేకుండా పనిచేస్తున్న ట్రాక్‌సిబ్బంది
- 3.5 కిమీల నుంచి 300 కి.మీ. వరకు ప్రతీరోజు తనిఖీలు

బాసర, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): రైల్వేల భద్రతకు రైలు పట్టాలు (ట్రాక్‌లు) చాలాకీలకం. ట్రాక్‌లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైళ్ల రాకపోకలు సురక్షితంగా ఉండేలా చూసేది రైల్వేల పాయింట్స్‌మెన్, కీమెన్, పెట్రోలింగ్ సిబ్బంది. వీరి శ్రమ, అంకితభావం రైల్వేల వ్యవస్థకు వెన్నుముక అని చెప్పొచ్చు. రైలుపట్టాల నిర్వహణలో ఈ సిబ్బందిపాత్ర అత్యంత కీలకమైనది. కీమెన్, పాయింట్స్‌మెన్ రోజుకు సుమారు 3.5 కి.మీ దూరం వరకు ట్రాక్‌ను నడుచుకుంటూ తనిఖీ చేస్తారు. అదే పెట్రోలింగ్ సిబ్బంది సుమారు 300 కి.మీ. వరకు ట్రాక్‌లను పరిశీలిస్తారు. వర్షాకాలంలో వీరి పనిమరింత కష్టంగా మారుతుంది. ట్రాక్‌లపై నిలిచిన నీరు, బురద జారే ప్రదేశాలు, అస్పష్టమైన దృశ్యాలు వీరి ప్రయాణాన్ని సవాలుగా మారుస్తాయి. వర్షంలో తడుస్తూ, ప్రమాదకర పరిస్థితుల్లో కూడా వీరు తమ విధులు నిర్వర్తిస్తుంటారు. ఈ సిబ్బంది నిరంత నిఘా వల్ల ఎన్నో రైలు ప్రమాదాలు నివారంచబడ్డాయి. ఈ ట్రాక్ సిబ్బంది నిరంత శ్రమ, అంకితభావంతోనే లక్షలాది ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోగలుతున్నారు. వర్షం, ఎండ, చలి ఏదైనా విధి నిర్వర్తిస్తున్న రైల్వే సైనికుల సేవలు తెరవెనుక మిగిలిపోతున్నాయి.

రాత్రి పగలు తేడా లేకుండా పనులు

వర్షాకాలంలో ట్రాక్‌లతనిఖీకి వీలుగా వాటర్‌ప్రూఫ్ బూట్లు, రైన్‌కోట్లు, రాత్రి సమయంలో పనిచేయడానికి వీలుగా శక్తివంతమైన హెడ్‌ల్యాంపులు వంటి పరికరాలను వారికి అందజేస్తారు. అలాగే ట్రాక్‌ల నిణ్యతను తనిఖీ చేయడానికి ప్రత్యేకమైన టూల్స్‌ను కూడా అందిస్తున్నారు. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించేందుకు వీలేగా ప్రతీ సిబ్బందికి వాకీ-టాకీలు లేదా మొబైల్ ఫోన్లు అందుబాటులో ఉంటాయి. ఈ వ్యవస్థ వల్లే సమస్యను పసిగట్టి వెంటనే చేరవేడయంతో రోజూ ఎన్నోప్రమాదాలకు బయట ప్రపంచానికి తెలియకుండానే కార్మికులు అడ్డుకట్ట వేస్తున్నారు.

ప్రత్యేక భద్రత శిక్షణ

ప్రమాదాలను నివారించడానికి, వర్షాకాలంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి వారికి శిక్షణ ఇస్తారు. ట్రాక్‌ల వద్ద భద్రతా నియమాలను పాటించడంపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తారు.

ప్రభుత్వం కల్పించే సదుపాయాలు



కామారెడ్డి వద్ద దెబ్బతిన్న రైల్వే ట్రాక్‌ను సరిచేస్తున్న కార్మికులు

నిరంతరం కష్టపడే ఈ సిబ్బందికి అవసరమైన వైద్యపరీక్షలు, ప్రథమ చికిత్స కిట్లు, ఆరోగ్యబీమా సౌకర్యాలు కూడా రైల్వేశాఖ కల్పిస్తోంది. ఈ విభాగంలో పనిచేస్తే ఎక్కువమంది కార్మికులు మన ప్రాంతంలో నైతే ఇతరరాష్ట్రాల వారే ఉన్నారు. సొంత ఊరుకో ఇంటికి వందల కిలోమీటర్ల దూరంలో కుటుంబాలతో సహాఇక్కడ స్థిపరడి కఠిన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగాలు చేస్తున్నారు.



గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

- ఎస్పీ జానకీ షర్మిల, నిర్మల్ జిల్లా

ప్ర: జిల్లాలో గణేష్ నిమజ్జనోత్సవానికి ఏర్పాట్లు ఎలా సాగుతున్నాయి?

జ: జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవాన్ని శాంతి యుత వాతావరణంలో జరుపుకునేలా ఇప్పటికే మం డపాల నిర్వాహకులతో సమావేశాలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు మొదలగు విషయాలపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాం.

ప్ర: నిమజ్జనోత్సవంలో ట్రాఫిక్ కష్టాలను ఏ విధంగా అధిగమిస్తారు?

జ: జిల్లాలోని ప్రధాన పట్టణాలైన నిర్మల్, భైంసా, ఖానాపూర్‌లలో గణేష్ నిమజ్జనోత్సవం సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండేందుకు ప్రత్యేకంగా డైవర్షన్ ప్లాన్ అమలు చేయనున్నాం. అత్యవసర సేవలకు ఆటంకం కలుగకుండా ప్రత్యేక మార్గాలను సిద్ధం చేయాలని క్షేత్రస్థాయిలో గల పోలీసు అధికారులకు ఇప్పటికే ఆదేశాలిచ్చాం.

ప్ర: శాంతిభద్రతల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: శాంతి భద్రతలను పరిరక్షించేందుకు అన్ని కూడళ్లలో పోలీస్ పికెటింగ్‌తోపాటు పెట్రోలింగ్ బృందాలు 24గంటలు విధుల్లో ఉండేలా ఆదేశాలిచ్చాం. అలాగే శోభాయాత్ర జరిగే రూట్‌లో డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తారు. ఎక్కడికక్కడ శాంతికమిటీ సమావేశాలు నిర్వహించి స్థానిక నాయకులు, మండపాల నిర్వాహకులకు సూచనలు చేశాం.

ప్ర:భారీవర్షాల నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

జ: వర్షాలు వరదల కారణంగా ఎవరైనా వరదల్లో చిక్కుకుపోతే వారికి వెంటనే సహాయం అందించేందుకు రెస్క్యూ బృందాలను, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచాం. లైఫ్ జాకెట్‌లతో పాటు బెలూన్ బోట్లు సిద్ధంగా ఉన్నాయి. ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటల పాటు అలర్ట్‌గా ఉండాలని ఆదేశించాం.

• నిర్మల్, ఆంధ్రజ్యోతి

నిర్ణయ శక్తి మహిళదే

- జిల్లాలో మహిళా ఓటర్లు 2,35,485
- పురుష ఓటర్లు 2, 3,805
- వెల్లడైన తుది జాబితా
- అన్ని జీపీల వారీగా విడుదల
- మహిళా ఓటర్లే అధికం
- రెండు దశలుగా జిల్లాలో పంచాయతీ ఎన్నికలు



ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

నిర్మల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి) : ఎట్టకేలకు గ్రామ పంచాయతీ ఓటర్ల తుది జాబితా విడుదలైంది. ఇప్పటివరకు మార్పులు చేర్పులతో సవరణలకు అవకాశం కల్పించిన అధికారులు మంగళవారం తుది జాబితాను వెలువరించారు. జిల్లాలో మొత్తం నాలుగు లక్షల 49 వేల 32 మంది ఓటర్లు ఉండగా వీరిలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. పురుష ఓటర్లు 2,13,805 మంది కాగా మహిళా ఓటర్లు 2,35,485 మంది ఉన్నట్లు జాబితా ద్వారా వెల్లడైంది. గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు దశలుగా నిర్వహించనున్నారు. ఈ దశలకు అనుగుణంగానే ఓటర్ల జాబితాను సైతం రూపొందించారు. మొదటి దశలో దస్తురాబాద్, లక్ష్మణచాంద, నిర్మల్ రూరల్, సారంగాపూర్, సోన్ మండలాల్లోని మొత్తం 202 గ్రామ పంచాయతీలలో ఎన్నికలను నిర్వహించనున్నారు. దీని కోసంగాను 1656 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. మొదటి దశలో రెండు లక్షల 11,313 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇదిలా ఉండగా రెండవ దశ కింద దిలావర్‌పూర్, నర్సాపూర్(జి), లోకేశ్వరం, కంటాల, భైంసా, ముథోల్, తానూర్, బాసర, కుబీర్ మండలాలలోని మొత్తం 198 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల కోసం 1712 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనుండగా మొత్తం 2లక్షల 37,989 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. జిల్లాలో మొత్తం 400 గ్రామ పంచాయతీలు ఉండగా 3368 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు.

చక్రం తిప్పనున్న మహిళలు

మహిళా ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా రిజర్వేషన్లు కూడా ఈసారి మారనున్నాయి. ఈసారి మొత్తం మహిళలు రెండు లక్షల 35,485 మంది ఓటర్లు ఉండగా ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మహిళా ఓటర్లే సర్పంచ్‌ల ఎన్నికల్లో కీలక పాత్ర నిర్వహించ నున్నారు. ఎన్నికైన సర్పంచ్‌ల భవితవ్యాన్ని వీరే శాసించనున్నారు. మహిళల ఓట్లు ఎక్కువగా ఎవరికి పోల్ అవుతాయో వారే విజేతలుగా నిలువనున్నారు. కాగా పురుషుల కన్నా మహిళలు దాదాపు 22 వేలకు పైగా ఎక్కువ ఓటర్లు ఉండడం గమనార్హం. మొదటి దశ కింద 9 మండలాల్లో జరిగే ఎన్నికల్లో మొత్తం మహిళలు 1,11,632 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనుండగా పురుషులు మాత్రం 99,678 మంది మాత్రమే ఓటర్లుగా ఉన్నారు. అలాగే రెండవ దశ 9 మండలాలలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో 1,23,853 మహిళా ఓటర్లు ఉండగా 1,14,127 మంది పురుష ఓటర్లు ఉన్నారు. రెండు దశలలో జరిగే ఎన్నికల్లో మహిళా ఓటర్లే సర్పంచ్, వార్డ్ మెంబర్ల గెలుపులో కీలక పాత్ర పోషించనున్నారు. ఇదిలా ఉండగా మొత్తం జిల్లాలోని 18 మండలాలలో ఇతర ఓటర్లు 12 మంది ఓటర్ల జాబితాలో నమోదయ్యారు.

అటవీ అధికారులపై కేసులు నమోదు చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : అటవీ అధికారులపై కేసులు నమోదు చేయాలని కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ.. ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో గత 40 సంవత్సరాలుగా సాగు చేసుకుని బతుకుతున్న పోడు భూమిలోని మామిడి మొక్కలను జేసీబీతో పీకివేసిన ఎఫ్ఆర్‌వో ఎఫ్ఎస్‌వోలపై చట్టరీత్యా కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సభ్యులు నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గేదెలను కాపాడిన గంగపుత్రులపై వీడీసీ ప్రశంసలు

లక్ష్మణచాంద, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గోదావరిలో తెప్పల సహాయంతో ఈదుకుంటూ వెళ్లి 170 గేదెలను కాపాడిన గంగపుత్రులను మునిపెల్లి గ్రామాభివృద్ధి కమిటీ మంగళవారం అభినందించింది. ప్రాణాలు సహితం లెక్క చేయకుండా గేదెలను గోదావరి ప్రవాహం నుంచి కాపాడి క్షేమంగా ఒడ్డుకు చేర్చిన బొడ్డు ఆశన్న, బొడ్డు పెద్దోళ్ల చిన్న సాయన్న, ఛైర్మన్ సాయన్న, బొడ్డు, మైరామన్న, పల్లికొండ శ్రీనివాస్‌లను శాలువాతో సన్మానించారు. అలాగే గోదావరి నదిలో చిక్కుకుపోయిన గుగ్లావత్ నాయక్‌ను రక్షించటానికి వచ్చిన జాతీయ, రాష్ట్ర విపత్తు నివారణ, రక్షణ బృందాలకు సహకరించిన మహిళ అబ్బడి లింగవ్వను కూడా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిపెల్లి వీడీసీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

వరదతో నీట మునిగిన పంట పరిశీలన

కుబీర్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీవర్షాలకు మండలంలో నీట మునిగిన పంటను మంగవారం ముథోల్ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావుపాటిల్ పరిశీలించారు. రైతులు పండించిన సోయా, పత్తి పంటలు నీట మునిగి పోగా వారితో మాట్లాడి నష్టాన్ని తెలుసుకున్నారు. అదేవిధంగా వరద దాటికి కొట్టుకుపోయిన రోడ్లు, బ్రిడ్జిలను పరిశీలించారు. రైతులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఆయనవెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, ఆత్మచైర్మన్ వివేకానంద, కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బషీర్, సీనియర్ నాయకులు బంకబాబు, కస్రా శివాజీ, భోజరాంపాటిల్, తదితరులున్నారు.

ముథోల్‌లో 582 ఎకరాల్లో పంట నష్టం

ముథోల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): మండలంలో భారీ వర్షాలతో 582 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ అధికారిణి రచన ప్రాథమికంగా అంచనా వేసినట్లు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి సుదర్శన్ రాథోడ్ ఆధ్వర్యంలో వరద నష్టంపై మంగళ వారం అన్నిశాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీలత మాట్లాడుతూ మండలంలోని పంట నష్టంతో పాటు దెబ్బతిన్న ఇళ్ల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత

కుంటాల, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల మృతిచెందిన రైతుల కుటుంబ సభ్యులకు సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రూ. 2లక్షల బీమాచెక్కులను మేనేజర్ సాజిద్, పీఏసీఎస్ ఛైర్మన్ గజ్జారాం, సీఈవో నాగభూషన్ బీమాచెక్కులను అందజేశారు. మండలంలోని లింబా (బీ)కు చెందిన రాజారపు రమేష్, లింబా(కే)కు చెందిన గంగుల మోహన్ ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందడంతో వారు కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, మల్లేష్, ఆనంద్‌రావు, డైరెక్టర్‌లు గజ్జారాం, తదితరులు ఉన్నారు.

భైంసాలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

భైంసా, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): భైంసాపట్టణంలోని విశ్రాంతి భవనం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి సుంకెట మహేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులతో పాటు పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలీల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

9న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్
జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

నిర్మల్‌రూరల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేదీన పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ 2025-26 గాను జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఒక మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయంలో ఈనెల 4లోపు తమ పేర్లునమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 7013396536 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- గంగాపూర్‌లో వంతెన పనుల పరిశీలన



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఖానాపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురుస్తున్న భారీవర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బావాపూర్, గోసంపల్లె, గోడలపంపు, దిలావర్‌పూర్, ఎర్వచింతల్, కొలాంగూడ గ్రామాల్లో వరద ప్రభావిత ప్రావంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట పొలాల్లోకి వరద నీరు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నిర్మాణ దశలో ఉన్న గంగాపూర్ వంతెనను ఆయన పరిశీలించారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే గంగాపూర్ వంతెన పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఆయనవెంట ఏఎంసీ ఛైర్మన్ భూమన్న, వైస్‌ఛైర్మన్ అబ్దుల్ మాజీద్, ఆత్మ కమిటీ ఛైర్మన్ తోట సత్యం, ఖానాపూర్ పీఏసీఎస్ ఛైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు రాజుర సత్యం, అంకం రాజేందర్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కడార్ల గంగనర్సయ్య, నాయకులు శోభన్‌బాబు, లక్ష్మీపతి గౌడ్, వీరేష్, అధికారులు, తదితరులున్నారు.

'బీసీలకు రాజ్యాధికారం కాంగ్రెస్‌తోనే సాధ్యం'

సోన్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రాజ్యాధికారం కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్‌నాయకులు నినాదాలు చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై సోన్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ రమేష్ రెడ్డి, ఆత్మ డైరెక్టర్లు లింగన్న, సాయికుమార్, మాజీ సర్పంచ్‌లు వినోద్, నాయకులు, కార్యకర్తలున్నారు.

కడెం: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు పెట్టడంపై మండలంలోని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ విగ్రహంవద్ద నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ భూషణ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్‌రెడ్డి, మండలఅధ్యక్షుడు మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తరిశంకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, తదితరులున్నారు.

కుభీర్: కుబీర్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోనెలు కళ్యాణ్, మాజీ జెడ్పీటీసీ శంకర్‌చౌహాన్, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ రాములుసార్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ సంతోష్, ఏఎంసీ వైస్‌ఛైర్మన్ హైమద్, ఏఎంసీ డైరెక్టర్లు అరుణ్, రాజాసింగ్, తదితరులున్నారు.

దస్తురాబాద్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ల నిర్ణయంపై కాంగ్రెస్ మండల నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ రామడుగు శైలజ, రమేష్ రావు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా నరేష్, తాజా మాజీ ఎంపీపీ సింగరి కిషన్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సురేందర్, ఆనంద్, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్యా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ చుంచు వెంకన్న, సీనియర్ నాయకులు శివయ్య, శ్రీనివాస్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణనాథులకు వీడ్కోలు

- పూజలు చేసి శోభాయాత్ర ప్రారంభించిన ఎస్పీ
- బందోబస్తు పర్యవేక్షణ



గణపతికి పూజలు చేస్తున్న జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

ముథోల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ముథోల్‌తోపాటు మండలంలోని చించాల, చింతకుంట తండా, ఎడ్‌బిడ్, రాంటెక్, బ్రహ్మన్‌గాం, తదితర గ్రామాల్లో మంగళవారం గణనాథుల నిమజ్జనోత్సవం భక్తిశ్రద్ధలతో సాగాయి. ఏడు రోజులపాటు వివిధ మండపాల్లో భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యలను పూజించారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గణనాథులను ప్రతిష్ఠించి గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. ముతోల్‌లో ఎస్పీ డా.జానకీషర్మిల నేతృత్వంలో భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అంతకుముందు జిల్లా ఎస్పీ ముథోల్‌లోని రామ్ మందిర్‌లో గల సార్వజనిక్ గణేష్ మండలి వద్ద పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ముథోల్‌లోని గణనాథుల శోభాయాత్ర వెళ్లే మార్గాలను పరిశీలించి, ఏఎస్పీ అవినాష్ కుమార్, సీఐ మల్లేష్, ఎస్సై బిట్లపెర్సెస్‌లను అడిగి తెలుసుకున్నారు. ముథోల్‌తోపాటు ఆయా గ్రామాల్లో లడ్డూ వేలం పాట పోటాపోటీగా పాల్గొన్నారు. అంతకుముందు ముథోల్‌లో గణేష్ నిమజ్జన శోభాయాత్ర లు శాంతియుతంగా, సురక్షితంగా జరగడానికి ఎస్పీ పోలీస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోలీసుశాఖ అన్ని విధాలైన ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా, ముథోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సెస్, ఇన్‌స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

సంక్షేమ పథకాలు గిరిజనులకు చేరేలా అధికారులు కృషి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ రూరల్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గిరిజనులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సూచించారు. మంగళవారం పట్టణంలోని టీఎన్జీవో హాల్‌లో ఆదికర్మ యోగి పథకం పరిధిలో మూడు రోజులపాటు జరిగే బ్లాక్ మాస్టర్ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు గిరిజనులకు అందినప్పుడే ఆర్థిక, సామాజిక ప్రగతి సాధ్యం అవుతుందన్నారు.

పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్

భైంసా, సెప్టెంబర్2 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీల పరిధిలో వివిధ పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను కాలయాపనకు తావులేకుండా తక్షణమే చెల్లించాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్‌పాటిల్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వాటర్స్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన మాజీ సర్పంచుల సంఘం ప్రతినిధులు ముథోల్ ఎమ్మెల్యేను రామారావ్ పాటిల్‌ను కలిసి సంబంధిత విషయంలో వినతి పత్రం అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పలువురు మాజీ సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని వాపోయారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ముథోల్, సెప్టెంబరు2 (ఆంధ్రజ్యోతి): ముథోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు కలిగి ఉండాలని, అలాగే నెట్, సెట్, పీహెచ్‌డీ గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. రాజనీతి శాస్త్రము- 1, చరిత్ర- 1, గణిత శాస్త్రము- 1, భౌతిక శాస్త్రంలో- 1 ఖాళీలు (మొత్తం -4) ఉన్నట్లు పేర్కొన్నారు. ఈనెల 5 సాయంత్రం 5 గంటల వరకు భైంసా గోపాల్‌రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులను చేసుకోవాలని తెలిపారు.

వైభవంగా కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఖానాపూర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శివాజీ నగర్‌కాలనీలో శ్రీశ్రీ గరుడయూత్ గోసంగి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం ఘనంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భారీగా తరలివచ్చి కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ మండప ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గరుడ యూత్ సభ్యులు పాల్గొన్నారు.